క్లుప్తంగా

ప్రభుత్వ పథకాలపై అవగాహన

చింతపల్లిరూరల్: మండలంలోని చౌడపల్లి, ఈదులబయలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, చింతపల్లిలో సర్పంచ్ దురియా పుష్పలత ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఏఈ సాయి, సర్పంచ్ లలిత, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ మీరా, ఎంపీటీసీ సభ్యులు జయలక్ష్మి, మీనాకుమారి, కో–ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై మండలంలోని కోల్లాపుట్టు పంచాయతీ బూసిపుట్టు గ్రామంలో నేచర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు గౌరీపట్నాయక్, సంతోష్ కుమార్, సింహాచలం, హరి, విజయ్, శాంతి పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పలకలు, పుస్తకాలు అందిస్తున్న సర్పంచులు, ఎంపీటీసీ, నేతలు

ముంచంగిపుట్టు: మండలంలోని జోలాపుట్టు పంచాయతీ బొంద్రుగూడ గ్రామంలో ఎంపీపీ పాఠశాలలో సర్పంచ్ భాగ్యవతి తన సొంత నిధులతో 94 మంది విద్యార్థులకు పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవడం ముఖ్యమన్నారు. సర్పంచ్‌లు నీలకంఠం, గంగాధర్, భాగ్యవతి, ఎంపీటీసీ కమల, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్యామ్, నేతలు సురేష్, మణి, మోహన్, భగత్‌రాం, వార్డు సభ్యులు దామోదరం, సుంక్ర, ఉపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత



బీమా నగదు అందజేస్తున్న దృశ్యం

కూనవరం: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టేకులబోరు గ్రామానికి చెందిన మట్ట వీరయ్య కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం ద్వారా తక్షణ సహాయం కింద రూ.10 వేలను సోమవారం అందచేశారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి ఆవుల మరియదాస్, మేరు కులం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దీకొండ గంగాధర్, సర్పంచ్ హేమంత్‌గాంధీ, సచివాలయం కన్వీనర్లు జోడి లక్ష్మి, ఎలిపే రమేష్, బొడ్డు శ్రీను, కూనరపు వెంకట్రావు వెల్ఫేర్ అసిస్టెంట్ సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కులగణనపై శిక్షణ ప్రారంభం

రాజవొమ్మంగి: కులగణన సర్వే సోమవారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మండ లంలోని 19 సచివాలయాల పరిధిలో 269 మంది గ్రామ వలంటీర్లకు ఎనిమిది బ్యాచ్‌లు గా విభజించి, సోమవారం రెండు బ్యాచ్‌లకు మంగళవారం రెండు బ్యాచ్‌లకు శిక్షణ ఇస్తున్న ట్టు ఎంపీడీవో యాదగిరీశ్వరరావు చెప్పారు. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు కులగణన ప్రక్రియ జరుగుతుందన్నారు.

స్పీడ్ స్టాపర్ల ఏర్పాటు

కొయ్యూరు: మండలంలోని వెలగలపాలెం నుంచి చింతపల్లి వెళ్లే మార్గంలో స్పీడ్‌స్టాపర్లను ఎస్‌ఐ రాజారావు ఏర్పాటుచేశారు. ఆయన మాట్లాడుతూ వాహనచోదకులు పరిమిత వేగంతో ప్రయాణించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు

చింతపల్లిరూరల్/రాజవొమ్మంగి/హుకుంపేట: కార్తీక సోమవారం సందర్భంగా జిల్లాలోని శైవ క్షేత్రాలు భక్తులతో కళకళలాడాయి. తెల్లవారుజామున ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కార్తీక దీపారాధన నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్నారు.

హుకుంపేట మండలంలోని ప్రముఖ్య పుణ్యక్షేత్రం మత్స్యగుండం శైవ క్షేత్రంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మత్స్యగుండంలో పుణ్యస్నానాలు అచరించి, మత్స్యదేవతలకు ప్రసాదం సమర్పించారు.

ఘనంగా కార్తీక వన సమారాధన

రాజవొమ్మంగి: గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, పలువురు అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9676392974, 9390991099
సాక్షి

ఆరోగ్య ప్రాప్తిరస్తు



అనంతగిరి పీహెచ్‌సీ



నేడు కార్పొరేట్‌కు దీటుగా ఆధునిక సౌకర్యాలతో వైద్య సేవలందుతున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి ఇచ్చిన ప్రాధాన్యం వల్ల గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా పూర్తిస్థాయిలో వైద్యం అందుతోంది. ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు ద్వారా ఆస్పత్రుల్లో జరిగిన అభివృద్ధితో కొత్త సొబగులు దర్శనమిస్తున్నాయి. గిరిజనులు ఎన్నడూ ఊహించని విధంగా పీహెచ్‌సీల్లో ఆధునిక సదుపాయాలతో అన్ని వేళలా మెరుగైన వైద్యం అందుతోంది. అభివృద్ధి అంటే ఇది కదా అని గిరిజనులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

పీహెచ్‌సీలకు మహర్దశ

నాడు-నేడుతో ఆస్పత్రుల అభివృద్ధి

మండలం : అనంతగిరి

పీహెచ్‌సీల సంఖ్య 4

పంచాయతీలు 24

నాడు-నేడులో మంజూరైన నిధులు రూ. 1.60 కోట్లు

పీహెచ్‌సీల్లో సిబ్బంది

వైద్యాధికారులు	2
స్టాఫ్ నర్సులు	3
ల్యాబ్ టెక్నీషియన్	1
ఫార్మసిస్టు	1
అప్తాలమిస్ట్	1
సూపర్‌వైజర్లు	4
శానిటేషన్ సిబ్బంది	1
యూడీసీ	1

పీహెచ్‌సీల్లో సేవలు

ప్రతి పీహెచ్‌సీలో జనరల్ పరీక్షలు, కంటి పరీక్షలు, రక్త పరీక్షలు, మలేరియా, టైఫాయిడ్ 16 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో 178 రకాల మందులతో పాటు అన్ని రకాల వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉన్నాయి. పీహెచ్‌సీ లో రెండుసార్లు గర్భిణులు వైద్య పరీక్షలు, సచివాలయాల పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం జరుగుతుంది. పీహెచ్‌సీల్లో బుధవారం, శనివారం వారాల్లో యూనివర్సల్ ఇమ్యునైజేషన్ పరీక్షలు చేస్తున్నారు. అపినకోట పీహెచ్‌సీలో బర్త్ వెయింటింగ్ హాల్ ద్వారా గర్భిణులకు వైద్య సేవలు. పీహెచ్‌సీల్లో త్వరలో కుటుంబ సంక్షేమ శస్త్ర చికిత్సలకు వైద్య శాఖ చర్యలు చేపట్టింది.



అనంతగిరి పీహెచ్‌సీలో రోగులు

అనంతగిరి: మండలంలోని అనంతగిరి, లంగుపర్తి, భీమవరం, పినకోట ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య కేంద్రాలున్నాయి. ఆయా పీహెచ్‌సీలకు ప్రభుత్వం నాడు-నేడు ద్వారా నిధుల ద్వారా కార్పొరేట్‌కు దీటుగా ల్యాబ్‌లు, ఓపీలు, డెలవరీ రూమ్, వెయిటింగ్ హాల్ తదితర సదుపాయాలు కల్పించింది. నాడు-నేడు ద్వారా మండల పరిధిలోని నాలుగు పీహెచ్‌సీల్లో రూ.1.60కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం, జగనన్న ఆరోగ్య సురక్ష తదితర కార్యక్రమాల ద్వారా గిరిజనుల చెంతకే వైద్యం అందుతుండడంతో సర్వత్రా ఆనందం వ్యక్తమవుతోంది.

- అనంతగిరి పీహెచ్‌సీలో.. రూ.45 లక్షలతో శ్లాబ్ మరమ్మతు, రన్నింగ్‌వాటర్, మరుగుదొడ్లు, ఎలక్ట్రికల్ వైరింగ్, టైల్స్, పెయింటింగ్ పనులను చేపట్టారు. పీహచ్‌సీ పరిధిలో అనంతగిరి, టోకూరు, బొర్ర, కుండిభ, కాశీపట్నం పంచాయతీల్లో సుమారు 50 గ్రామాలున్నాయి. పీహెచ్‌సీ రోజూ వారీ ఓపీ 150 వరకు ఉంటుంది.
- లంగుపర్తి పీహెచ్‌సీలో.. రూ.33 లక్షలు, ప్రహరీ, మరుగుదొడ్లు, టైల్స్, పెయింటింగ్, గోడలకు పుట్టి, ఎలక్ట్రికల్ వైరింగ్, రన్నింగ్ వాటర్ పనులు చేపట్టారు.పీహెచ్‌సీ పరిధిలో గుమ్మ, పెదబిడ్డ, వాలాసీ, వేంగడ, పైనంపాడు పంచాయతీల్లో సుమారు 52 గ్రామాలున్నాయి. పీహెచ్‌సీ రోజూ వారీ ఓపీ 120 నుంచి 140 వరకు ఉంటుంది.
- భీమవరం పీహెచ్‌సీలో.. రూ.32 లక్షలతో ప్రహరీ, రన్నింగ్‌వాటర్, ఎలక్ట్రికల్ వైరింగ్, మరుగుదొడ్లు, పెయింటింగ్ పనులు చేశారు. పీహెచ్‌సీ పరిధిలో భీంపోలు, గుమ్మకోట, గరుగుబిల్లి, ఎస్.ఆర్.పురం, రొంపిల్లి పంచాయతీల్లో సుమారు 40 గ్రామాలున్నాయి. పీహెచ్‌సీ రోజూ వారీ ఓపీ 120 నుంచి 140 వరకు ఉంటుంది.
- పినకోట పీహెచ్ పరిధిలో రూ.50లక్షలతో పనులు రన్నింగ్ వాటర్, మరుగుదొడ్లు పనులు చేశారు. పీహెచ్‌సీలో పరిధిలో కివర్ల, పెదకోట, పినకోట, జీనబాడు పంచాయతీల్లో 50 గ్రామాలున్నాయి. పీహెచ్‌సీల రోజూవారీ 100 ఓపీ ఉంటుంది.



అనంతగిరి పీహెచ్‌సీలో డెలివరీ గది



లంగుపర్తి పీహెచ్‌సీ

వైద్య సేవలు బాగున్నాయి



నాపేరు లక్ష్మి, మాది బొర్రా గ్రామం. నాకు అనారోగ్యం కావడంతో రెండు రోజులు ఇబ్బంది పడ్డాను. అనంతరం అనంతగిరి పీహెచ్‌సీకి వెళ్లాను. అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేసి, మందులు ఇచ్చారు. నా బాబుకు జ్వరం, జలుబుతో ఇబ్బంది పడుతుండడంతో పీహెచ్‌సీకి తీసుకెళ్లాను. పిల్లల వైద్యుడు పరీక్షలు చేసి, మందులు ఇచ్చారు. ఆరోగ్య సూచనలిచ్చారు. వైద్య సేవలు బాగున్నాయి.

అన్ని వేళల్లో వైద్యం



పీహెచ్‌సీ ద్వారా అన్ని వేళల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. ఏ సమయంలోనైనా వైద్యసేవలు అందుతున్నాయి. గతంలోని ఇబ్బందులు పడేవారేం. ఇప్పుడు అ పరిస్థితి లేదు. అన్ని రకాల మందులు ఉన్నాయి. ప్రైవేట్ కన్నా పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్యం అందుతోంది. సంతోషంగా ఉంది.

– రాజారావు, మేడపర్తి గ్రామం

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం



మెరుగైన వైద్యసేవలు అందించటమే ప్రభుత్వం లక్ష్యం... మారుమూల గ్రామాల్లో సైతం గిరిజనులకు వైద్యసేవలను అందించటమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. నాడు నేడులోని 65 పీహెచ్‌సీలో అన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వం కషిచేస్తోంది. జిల్లావ్యాప్తంగా 128 మంది వైద్యాధికారులు, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు బీఎస్సీ నర్సింగ్‌చేసిన నిపుణులు ద్వారా వైద్యసేవలను అందిస్తున్నాం.

– డాక్టర జమాల్‌బాషా, డీఎంహెచ్‌వో, పాడేరు

అందుబాటులో అన్ని సేవలు



పీహెచ్‌సీల్లో ప్రజలకు అందుబాటులో వైద్యులు, సిబ్బంది ఉంటున్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నాం. గ్రామాల్లో వైద్య సేవలు నిర్వహిస్తున్నాం. ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు చేసి, మందులు ఉచితంగా ఇస్తున్నాం. మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నాం.

– డాక్టర్ బేబీ జాహ్నవి, వైద్యాధికారి అనంతగిరి పీహెచ్‌సీ



భీమవరం పీహెచ్‌సీ

సమస్యలపై వినతి



కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రాజవొమ్మంగి: పాడేరులో కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను రాజవొమ్మంగి మండలం జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తదితరులు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. పలు గ్రామాలకు రోడ్లు, పీహెచ్‌సీకి ప్రహరీ, చైతన్యనగర్‌లో అంగన్‌వాడీ కేంద్రం, జాతీయ రహదారి నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు పరిహారం తదితర అంశాలపై వినతిలో పేర్కొన్నారు. దీనిపై కలెక్టర్ సుమిత్‌కుమార్ సానుకూలంగా స్పందించినట్టు వారు చెప్పారు. కో–ఆప్షన్ సభ్యుడు కామేష్, నాయకులు వి.సత్యనారాయణ తదితరులున్నారు.

గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



గ్రామస్తులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు: గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. నడింపాలెం సచివాలయం పరిధిలో కాట్రగెడ్డ, బట్టపనుకుల, గన్నెర్లపాలెం, తీగలమెట్ట, గాంకొండ, నడింపాలెం, నల్లగొండ, దిబ్బలపాలెం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో 328 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేశారన్నారు. గిరిజనుల అభ్యున్నతి కోసం అనేక పథకాలు అమల్లోకి తీసుకొచ్చారన్నారు. చంద్రబాబు మాయమాటలను, మోసపూరిత హామీలను నమ్మొద్దన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి, జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు నూకరాజు, ఎంపీటీసీ సోమాగాంధీ, అప్పారావు, మల్లేశ్వరి, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు మహేశ్, చింతపల్లి ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, వైస్ ఎంపీపీలు వెంకటరమణ, నూకాలు, మండల పార్టీ అధ్యక్షుడు బాబులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

చింతపల్లిరూరల్: మండలంలోని అన్నవరం పంచాయతీ పరిమబంద గ్రామంలో జెడ్పీ నిధులు రూ.4లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య సోమవారం భూమిపూజ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, ఎంపీటీసీ సభ్యుడు కొర్ర సూరిబాబు పాల్గొన్నారు.

అర్హులకు ఉచిత గ్యాస్ కనెక్షన్

వీఆర్ పురం: మండల కేంద్రంలోని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల రామారావు ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్‌లను సోమవారం అందజేశారు.

ఆయన మాట్లాడుతూ ఉజ్వల యోజన పథకం ద్వారా అందిస్తున్న గ్యాస్ కనెక్షన్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాయకులు రాంబాబు, నాగేశ్వరరావు, రాజేంద్ర, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోఎఫ్ఆర్ పట్టాల పంపిణీ

ముంచంగిపుట్టు: పనసపుట్టు పంచాయతీ లుక్కురు గ్రామంలో 18 మంది గిరిజన రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను సర్పంచ్ జనం నోయిన సోమవారం అందజేశారు. తిరుపతి, వీఆర్‌వో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు



భీరంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి



పల్లె నిద్ర చేస్తున్న పార్టీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ తదితరులు



మొల్లేరులో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

జి.మాడుగుల: మహాత్మా గాంధీ కలలు సాకారం చేసి గ్రామాల పురోగాభివృద్ధి, పేదల జీవాతాల్లో వెలుగులు నింపిన జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి తెలిపారు. మండలంలో భీరం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొన్నారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి కోసం సీఎం జగనన్న అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారన్నారు. ఎంపీటీసీ సభ్యుడు ఎస్.చిన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.మత్స్యకొండంనాయుడు, సచివాలయ కన్వీనర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని బాబుశాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చేపట్టిన పల్లె నిద్ర కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు పి.మల్లికార్జున్, సర్పంచ్ బంగారమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు పార్వతమ్మ తదితరులు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జగబందు, మండల కన్వీనర్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని గన్నెరపుట్టు, చీకుమద్దుల గ్రామాల్లో జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, పార్టీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ తదితరులు సోమవారం పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. పార్టీ జెండా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వం పథకాలు అందజేస్తోందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు జి.కొండబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.సింహాచలం, జేసీయస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలోని గొందిపాకలులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య తదితరులు పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ పేదలకు పథకాలు అందజేస్తూ జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎం.రవి, ఎంపీటీసీ సభ్యుడు మోహన్‌రావు, జిల్లా కమిటీ కార్యదర్శి గణబాబు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని అడుగులపుట్టు, లక్ష్మీపేట గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జె.సూర్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు కె.బొంజుబాబు తదితరులు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు వి.ఆనందరావు, వైస్ ఎంపీపీ కె.రాజుబాబు, మాజీ జెడ్పీటీసీలు జర్సింగి గంగాభవాని,కొంటా సూర్యనారాయణ, సర్పంచ్‌లు కె.సురేష్‌కుమార్. కె.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్: మండలంలోని దోకులూరులో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.రాంబాబు తదితరులు పార్టీ జెండాను, సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కె.సూరిబాబు, సర్పంచ్‌లు కె.సన్నిబాబు, బి.చిట్టిబాబు, వి.రాంబాబు, జి.నీలకంఠం, ఎస్.లక్ష్మణరావు, ఎంపీటీసీలు నర్సింహమూర్తి, రామకృష్ణ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ్లన్నదొర, పార్టీ పంచాయతీరాజ్ విభాగ జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బసవన్నదొర, కన్వీనర్లు కొండబాబు, భీమరాజు, శిరీష పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని లక్ష్మీపురంలో జరిగిన కార్యక్రమంలో మండల కన్వీనర్ జి.ప్రశాంత్, సచివాలయ కన్వీనర్ ఆర్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని మొల్లేరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, సర్పంచ్ కె.లక్ష్మి తదితరులు సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వైస్ ఎంపీపీలు రామతులసి, గంగాదేవి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మొల్లేరు సొసైటీ చైర్మన్ తిరుపతిరావు, కన్వీనర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలోని చావడికోటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలిత కుమారి, ఎంపీడీవో కిషోర్, మండల పార్టీ కన్వీనర్ సత్తి సత్యనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్, మండల పార్టీ కార్యదర్శి గంగరాజు, ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్ తదితరులు పాల్గొన్నారు.



గొందిపాకలులో బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య



చావడికోటలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



బాబుశాలలో మాట్లాడుతున్న నాయకులు

దేవిపట్నం: మండలంలోని కొండమొదలులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కుంజం మురళీ, జెడ్పీటీసీ సభ్యురాలు సత్యవేణి, బాజ్జీ, మురళీకృష్ణ, పార్వతి, రమణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాడేరు డివిజన్:
9010973030, 9010234557
Office mail : sakshiadvtvsp@gmail.com